manamahatinews.com

బుధవారం,
ఫిబ్రవరి 11, 2026

మన మహతి న్యూస్



# అశోక్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ విద్యార్థి సేన క్రికెట్ టోర్నమెంట్

**- మూడవరోజు ప్రారంభించిన రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం మరియు ప్రొఫెసర్ మల్లారెడ్డి మరియు ప్రొఫెసర్ రమేష్ నాయక్ లిసేవాలాల్ విద్యార్థి సేన స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వంకుడోత్ అశోక్ నాయక్**



**హన్మకొండ ఘంటారావమ్, మహతి న్యూస్ ప్రతినిధి:-**
కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ బంజారా విద్యార్థులు, సేవాలాల్ సేన క్రికెట్ టోర్నమెంట్ మరియు అథ్లెటిక్స్ పోటీలను ఘనంగా ప్రారంభించిన రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం మరియు ప్రొఫెసర్ మల్లారెడ్డి మరియు ప్రొఫెసర్ రమేష్ నాయక్ గారు పాల్గొని విద్యార్థులలో శక్తి నైపుణ్యాన్ని అలాగే క్రీడారంగంలో ప్రపంచాన్ని చాటే విధంగా కాకతీయ యూనివర్సిటీ ముందుండాలని ప్రొఫెసర్ రామచంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను విద్యతోపాటు అన్ని పాటలు అన్ని రంగాలలో పాల్గొని ఆరోగ్యంగా జీవించి యూనివర్సిటీకి మంచి పేరు నైపుణ్యాన్ని తీసుకురావాలని ప్రొఫెసర్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సేవాలాల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బంజారా విద్యార్థి పాటుపడాలని ప్రొఫెసర్ రమేష్ నాయక్ ఆకాంక్షించారు. ఇంత ఘనంగా కాకతీయ యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని క్రీడలను ఏర్పాటు చేయడంలో బంజారా విద్యార్థుల ఉత్సాహాన్ని కొనియాడారు. గిరిజన విద్యార్థులతో పాటు యూనివర్సిటీలో చదువుతున్న వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు ఈ సేవాలాల్ టోర్నమెంట్లో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని, విద్యతో పాటు విజ్ఞానాన్ని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ దాదాపు 32 విభాగాలను చెందిన విద్యార్థులు, గిరిజన సంఘం నాయకులు, పాల్గొని ఈరోజు విజయవంతం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మూడవ శ్రీను, వెంకన్న, సచిన్, నరేష్, సంతోష్ , చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు....

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో కౌటిల్య స్కూల్ గిరిజన విద్యార్థుల ప్రతిభ



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 10 మహతి న్యూస్ ప్రతినిధి:-**
హనుమకొండ నగరంలోని వికాస్ నగర్ లో గల కౌటిల్య స్కూల్ నందు చదువుతున్న ఇద్దరు గిరిజన విద్యార్థులు అబాకస్లో ప్రతిభ కనబరిచారు ఇందులో రెండవ తరగతి చదువుతున్న లావుడియా సంజీవ్ మరియు ఐదవ తరగతి చదువుతున్న శ్రీమంతు నాయక్ ఇరువురు హైదరాబాదులో నిర్వహించిన విశ్వం ఎడ్యుకేట్ అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అవార్డులను సాధించారు ఇందులో ఎల్ సంజీవ్ జీనియస్ అవార్డు సొంతం చేసుకోగా,శ్రీమంత్ రైజింగ్ స్టార్ అవార్డును అందుకున్నారు. చిన్న సంస్థగా ప్రారంభమై కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ఎదుగుతూ పిల్లలను ప్రయోజకులను చేస్తూ చిన్నపిల్లల్లోని ప్రతిభను వెలికితీస్తూ వారిని ప్రయోజకులుగా మారుస్తున్న కౌటిల్య యాజమాన్యం ప్రిన్సిపల్ శాలిని కి, డైరెక్టర్ వర్మ కి కరస్పాండెంట్ అశోక్ రెడ్డి,కిగిరిజన సంఘం తరఫున అభినందనలు తెలిపారు. ఇంత చిన్న వయసులో ఇంతటి ఘనత సాధించినందుకు చిన్నారులను ప్రత్యేకించి గిరిజన సంఘంజిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న నాయక్, రమేష్ నాయక్ సరోజ బాయ్ జిల్లా అధ్యక్షులు పల్లంకొండ శ్రీకాంత్ డీజే లాలూ కవిత కర్ణాకర్ ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

# రంగశాపేట్ సంఘటన యావత్ బంజారా జాతి అలోచించి పోరాటానికి సిద్ధం అవ్వాలని : లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ పిలుపు





**మన మహతి న్యూస్ వరంగల్ జిల్లా ఫిబ్రవరి 10**
వరంగల్ జిల్లాలోని రంగశాపేట్ లో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్మించుకున్న బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి దొంగతనంగా తొలగించిన విషయంలో ఆలోచిస్తే ఈ దేశంలో బంజారాలు ఇంకా ఎన్ని సంవత్సరాలు ఇలా అణిచివేతకు గురి కావాలి. సేవాలాల్ మహారాజ్ విగ్రహాని తొలిగించి సభ్యసమాజంలో మా బంజారా జాతి మనోభావాలను దెబ్బతీసి మతాల మధ్య చిచ్చు పెట్టాలని చుసిన వారిపైన తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకొని మా ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి అప్పచెప్పకపోతే రేపు జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి అని హేచ్చరిస్తున్నాం.మా జాతిని ఈ తెలంగాణ రాష్ట్రంలో చాలా చోట్ల చాలా విధాలుగా ఇబ్బందులకి గురి అవుతున్న రాష్ట్రం ప్రభుత్వం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.ఇప్పటికైనా మా యావత్ బంజారా జాతికి ఒకటే చెపుతున్న మన హక్కులని మనకు ఎవరు అమర్చి ఇవ్వరు కాబట్టి జరిగిన ఈ రంగశాపేట్ సంఘటనని దృష్టిలో పెట్టుకొని మనం మన హక్కులను కొట్లాడి తీసుకోవాలి లేకపోతే ఈరోజు మన దేవుడికే దిక్కులేదు రేపటి రోజు మనకు కానీ మన జాతిని కానీ ఉనికి లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర బంజారా రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు మేధావులు వ్యాపారస్తులు కవులు జర్నలిస్టులు కార్మికులు వివిధ హోదాల్లో ఉన్న బంజారా ముద్దుబిడ్డలందరూ రావాల్సిందిగా మనవి సేవలాల్ మహారాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా పల్లవి రాజు నాయక్ బంజారా నాయకులందరూ పాల్గొనాలని మనవి

# ఏసీబీకి చిక్కిన సబ్ ఇన్స్పెక్టర్



**హైదరాబాద్ మహతి న్యూస్ ప్రతినిధి:-**
మాదాపూర్ పోలీస్ స్టేషన్లో అవినీతి బయటపడింది. మాదాపూర్ పీఎస్లో పనిచేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా చిక్కాడు. ఫిర్యాదుదారుడి నుంచి కేసు విషయంలో సహకారం అందిస్తానని చెప్పి రూ.50,000 లంచం డిమాండ్ చేసిన వినయ్, ఆ మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. లంచం మొత్తం స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, వినయ్ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనతో మాదాపూర్ పోలీస్ స్టేషన్లో కలకలం రేగింది. ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు హెచ్చరించారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# జాతీయస్థాయిలో షూటింగ్ బాల్ క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు



**మన మహతి.న్యూస్ ప్రతినిధి.**ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుండి 9 వరకు తిరుపతి ఆర్ట్స్ కళాశాలలో జరిగిన 35.వ, సౌత్ జోన్ షూటింగ్ బాల్ జాతీయస్థాయి జూనియర్ ,సీనియర్ మహిళల పోటీలలో తెలంగాణ షూటింగ్ బాల్ సీనియర్ మహిళా జట్టులో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఆధ్వర్యంలో,బి. శ్రీజ మంగంపేట.కె. శ్రీనిధి సజ్జకాన్ పేట టి.అవంతి అమర్ చింత ఎస్. సువర్ణ ఐజ అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి తెలంగాణ జట్టు గెలుపునకు ప్రధాన పాత్ర పోషించి ,జాతీయస్థాయిలో షూటింగ్ బాల్ క్రీడల్లో ప్రథమ స్థానం సంపాదించి ట్రోఫీ,బంగారు పథకాలు, మెరిట్ సర్టిఫికెట్స్ పొందినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోచ్ బి.గోపాలం తెలిపారు. అలాగే జూనియర్ బాలికల విభాగమున ఏ. స్రవంతి.ఉప్పల్ పాడు, జి. దివ్య మానాజీపేట.బి. స్వాతి కోయిల్ కొండ తెలంగాణ జట్టు తరుపున ఆడి తెలంగాణ జట్టు మూడో స్థానం పొందుటకు చక్కని పాత్ర పోషించి కాంస్య పథకాలు, మెరిట్ సర్టిఫికెట్లు ఏపీ ప్రధాన కార్యదర్శి పరుశరాముడు ,తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి .గోపాలం ద్వారా మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను పొందినట్లు బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో ప్రథమ స్థానం ,తృతీయ స్థానం పొందిన మహిళలను, బాలికలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య , వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఏ. అడమ్స్, బి. పుష్ప పిఈటి, తాన్ సింగ్, పీఈటిలు రమేష్, రాములు ,అంజి ,చంద్రమోహన్, మంజునాథ్, రజిని, లావణ్య, రమ్య,అవంతి అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం బీజేపీ నేతలు మరణాన్ని రాజకీయం చేయడం బాధ కలిగిస్తోంది

**- మంత్రివర్యులు వాకిటి శ్రీహరి**



**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్.నియోజకవర్గం.మరణించిన మహాదేవప్ప కుటుంబానికి అండగా నిలబడాల్సిన బీజేపీ పార్టీ నేతలు ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నాంఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం కార్యకర్తల ఆత్మహత్యలపై రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదుమహాదేవప్ప ఆత్మహత్యకు నాకు ఎలాంటి సంబంధం లేదుమహాదేవప్ప ఆత్మహత్యకు నాకు సంబంధం ఉన్నట్లు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం ప్రజలను తప్పుదోవ పట్టించేలా బీజేపీ నేతలు మాట్లాడం సరికాదు
మహాదేవప్ప ఆత్మహత్య విషయంలో మీడియా వాస్తవాలను చూపాలి - మంత్రి వాకిటి శ్రీహరి

# తిరువూరులో ఘనముగా హెల్పింగ్ హాండ్స్ 15.వ వార్షికోత్సవం



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.11**
తిరువూరులో ఘనముగా హెల్పింగ్ హాండ్స్ 15.వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం తిరువూరు సాయి రాఘవ ఎస్టేట్ షాదీ ఖానా లో జరిగిన హెల్పింగ్ హాండ్స్ గ్రూపు 15.వ వార్షికోత్స కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడ సబ్ ఇన్స్పెక్టర్ కేవిజివి సత్యనారాయణ కు ఘన స్వాగతం పలికిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించిన గ్రూప్ సభ్యులకు అదేవిధంగా తిరువూరులో రక్త దానాలు చేసి ప్రాణాలను కాపాడుతున్న హెల్పింగ్ హాండ్స్ గ్రూపు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ కె.విజీవి సత్యనారాయణకు శాలువా కప్పి పూల దండలు,పుష్పగుచ్ఛాలతో సత్కరించిన సామాజిక వేతలు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు ఈ కార్యక్రమంలో.మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా జై భీమ్ సేవా దళం (భారత్) మహిళా అధ్యక్షురాల. కే.భ్రమరాంబ భారతీయ జనతా పార్టీ నాయకులు అబ్రహం, హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు నరేష్,దిలీప్,కామెడీ స్టార్ పజాల్ బాయ్,పాల్గొన్నారు.

# యువ క్రికెటర్లకు రాష్ట్రస్థాయి అవకాశం



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా** చెందిన ముగ్గురు యువ క్రీడాకారులు అండర్-17 రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. మక్తల్. కు చెందిన బి.మణివర్ధన్, అర్ఫాన్, అనిల్ రాష్ట్రస్థాయి జట్టులో చోటు సంపాదించారు. వీరు ఏప్రిల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-17 క్రికెట్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, డీవైఎస్వో శెట్టి వెంకటేశ్ వారిని అభినందించి, భవిష్యత్తులో మరింత ఎదగాలన్నారు.

# జక్లేర్ టూ పులిమామిడి రహదారిపై రోడ్డుపైనే మురుగునీరు



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ మండలంలోని జక్లేర్ – పులిమామిడి రహదారిపై మురుగునీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నెల రోజులుగా ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు నేరుగా రోడ్డుపైకి వదలడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు మండిపడుతున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ఉన్న వాటిని శుభ్రం చేయకపోవడంతో నివాస ప్రాంతాలు కలుషితమవుతున్నాయని, తక్షణమే అధికారులు స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఏజీహెచ్ఎస్ పాల్వంచ పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ మధుకర్



**మన మహతి న్యూస్ పాల్వంచ** ప్రత్యేక అధికారి విధుల్లో భాగంగా పాల్వంచ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను స్పెషల్ ఆఫీసర్, గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ సందర్శించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు జవాబులు రాసే విధానం, దీర్ఘకాలం గుర్తుంచుకునే చదువు పద్ధతులను వివరించారు. ఆయన సూచనలపై విద్యార్థులు, బోధన సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు గణిత సూత్రాల పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యుఓమంగ, ఆంగ్ల ఉపాధ్యాయుడు కిషన్, స్టడీ అవర్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అనిరుధ్ రెడ్డిపై అనర్హత వేటు వేయాలి: జనసేన

**మన మహతి న్యూస్ ప్రతినిధి.**జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై. అనుచిత వ్యాఖ్యలు చేసిన జడ్చర్ల




ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై అనర్హత వేటు వేయాలని ఆపార్టీ తెలంగాణ విభాగం డిమాండ్ చేసింది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికి జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే. వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పుర..పోరు షురూ

**మన మహతి న్యూస్ పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఎన్నికల డిస్ట్రిబ్యూటర్ సెంటర్ పాల్వంచకు హాజరయ్యారు. కొట్టడం కార్పొరేషన్ కు మొదటిసారిగా జరుగుతున్న ఎన్నికలలో ప్రజలందరూ సహకరించి ఓటరు హాజరు శాతాన్ని పెంచాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకున్నామని ఎస్పీ అన్నారు.



# తంగేళ్ల బీడుకు చెందిన రౌడీషీటర్ బ్లాక్మెయిలర్-హనీ ట్రాపర్-కనపర్తి రేణుకాకు-పిడి యాక్ట్-నగర బహిష్కరణ విధించాలి

**- మానవ హక్కుల పరిరక్షణ-ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వాసం!**





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.11**
తిరువూరు నగర పంచాయతీ శివారులో ఉన్న తంగెళ్ల బీడుకు చెందిన రౌడీ షీటర్.హనీ ట్రాపర్. బ్లాక్మెయిలర్ కు.

పిడి యాక్ట్ మరియు నగర బహిష్కరణ విధించాలని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా డిమాండ్ చేశారు. ఆమెపై గతంలో ఎంతో నేర చరిత్ర ఎన్నో నేరాలు ఉన్నప్పటికిని పీడీ యాక్ట్ విధించడానికి లోకల్ పోలీసు ఆమెకు సహకరిస్తుందని మెహర్ బాబా తెలిపారు. గతంలో ఇంటిలో అడ్డుకుంటూ వానరపై గొడవపడి నిర్ధాక్షణంగా కొట్టి చంపిన దగ్గర నుండి భర్త కూడా ఏమి చేసే బ్లాక్ మెయిల్కు అడ్డుస్తున్నాడని చంపి గుండె నొప్పిగా చిత్రకరించిన విషయంపై ప్రభుత్వ ఉద్యోగి, వీఆర్వోను బ్లాక్ మెయిల్ తో హనీ ట్రాఫిక్ చేసి నిర్ధాక్షణంగా కుటుంబమంతా కలిసి చంపిన దగ్గర నుండి ఆ సీటర్ చేసిన ఒక చీకటి అగత్యమును జర్నలిస్టుగా వార్తలు తీసినందుకు ఆ రౌడీ షీటర్ జర్నలిస్టుపై చేసిన దాడిపై విజయవాడ పోలీస్ కమిషనర్. మండల మెజిస్ట్రేట్ తాసిల్దార్ పర్యవేక్షణలో విధించిన పీడీ యాక్ట్ ను కూడా ఉల్లంఘించిన సందర్భాల్లో తిరువూరు పోలీస్ ఈ కేసును మసి పూసి మారేడు కాయను చేశారు. అదే విధంగా ఈ మధ్యకాలంలో కూడా ఒక టీమును ఏర్పాటు చేసుకొని ఎంతమందినో బ్లాక్ మెయిల్ చేసి లక్షల లక్షలు వసూలు చేసిన నేపథ్యంలో కొంత సొమ్మును రికవరీ చేసి పోలీసులు బాధ్యతలకు ఇచ్చిన ఆరోపణలు కూడా లేకపోలేదు మరలా 2025 సంవత్సరంలో కూడా పోలీస్ అధికారులు మండలం ఎస్టేట్ ఆధ్వర్యంలో విధించిన బైండ్ వర్డ్ కూడా ఉల్లంఘించి మరల ఒక హనీ ట్రాప్ బ్లాక్ మెయిల్ తో చేసిన ఈ రౌడీ షీటర్ పై పీడీ యాక్ట్ విధించి నగర పరిష్కరణ వినుచుటకు తిరువూరు లోకల్ పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే మీ చట్టంలో ఉన్న లోపాలను పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా తెలిపారు. ఆ పేటలో ఉన్న కొందరు ఆ షీటర్ బయటికి రాకుండానే భయభ్రాంతులకు గురవుతున్నారు గతంలో కూడా బయటకు వచ్చిన తర్వాత పోలీసులకు నా పైన సాక్షాలు చెప్పింది ఎవరా అని ఇంటింటికి తిరుగుతూ తలుపులు కొడుతూ భయ భ్రాంతులకు గురి చేసిందని నగర ప్రజల వాపోతున్నారు. ఇటువంటి రౌడీ షీటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ విధించాలని ఆ తంగేడు వీడు ప్రజలు కూడా కోరుతున్నారు ఆ నగర ప్రజల ఆలోచనల మేరకు ఆ షీటర్ పై చర్యలు తీసుకోకుండా మరల ఆ పేడలో భయభ్రాంతులకు గురిచేసిన ఆ పేటలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా జరిగితే దాని మూల్యం పోలీసు వారు చెల్లించుకోక తప్పదని మెహర్ బాబా తెలిపారు.

# హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సేవా కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయి

**- రక్తదానం మరొకరికి ప్రాణదానం!**
**- కొండపల్లి మున్సిపాలిటీ 5.వ డివిజన్ కౌన్సిలర్ మొగిలి దయ**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ : ఫిబ్రవరి.11**
హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ 15.వ వార్షికోత్సవ సందర్భంగా సాయి రాఘవ ఎస్టేట్ షాదీఖానాలో జరిగిన కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ దయ(కాపో) సొసైటీ చైర్మన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానం అని ఎటువంటి ధనాపేక్ష లేకుండా ఆపదలో ఉన్న వారికి నిజాయితీగా సేవ చేసే వారే నిజమైన నాయకులు అని 2014.వ సంవత్సరం నుండి ఇప్పటివరకు (కాపో) సొసైటీ ద్వారా సుమారు 3,600 మందికి పైగా రక్త దానం చేసి వేల మంది ప్రాణాలకు కాపాడటం జరిగిందని కొండపల్లి లో కరోనా కష్టకాలం.లాక్ డౌన్ లో 8.లక్షల రూపాయలకు పైగా సొంత నిధులతో పేదలకు అన్నదానాలు, నిత్యవసర సరుకులు,మరియు వస్తువులు వితరణగా అందించడం జరిగిందని,రక్తదానం ద్వారా జరిగే ఆరోగ్యకరమైన అంశాలను వివరించి తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ 14.సంవత్సరాలు నిర్విరామంగా ఎన్నో సేవా



కార్యక్రమాలు మరియు అత్యవసర సమయంలో ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానం చేస్తూ వేలమంది మంది ప్రాణాలు కాపాడి 15.వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు. ఎటువంటి ధనాపేక్ష లేకుండా మదర్ తెరిసా ఆశయాలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హాండ్స్ మద్దిబోయిన నరేష్ మరియు టీం సభ్యులకు ధన్యవాదములు తెలుపుతున్నానని ముందు ముందు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మరెన్నో సేవా కార్యక్రమాలు మరియు రక్త దానాలు నిర్వహించి ప్రజల ఆశీస్సులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ దేవుని దీవెనలు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని, హెల్పింగ్ హాండ్స్ గ్రూపుకి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన కౌన్సిలర్ దయాకు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు.

# ధర్మసాగర్ మండలం నందు ప్రాథమిక పాఠశాల రాపాకపల్లి నందు ప్రధానోపాధ్యాయులు జి ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో

**హనుమకొండ జిల్లా 10 న్యూస్**
ధర్మసాగర్ మండల్ నందు ప్రాథమిక పాఠశాల జిల్లా పర్యవేక్షణ బృందం సందర్శించడం జరిగినది ఈ సందర్భనలో పలు అంశములు పరిశీలించనైనది ముఖ్యంగా పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు ఎనలేని కృషి చేసినారు పాఠశాల అభివృద్ధికి విద్య పట్ల పరిసరాల పట్ల మరియు తల్లిదండ్రుల పట్ల పాఠశాల అభివృద్ధికి తన సొంత ఖర్చులతో పాఠశాలను చాలా తీర్చిదిద్దటంలో మొదటి స్థానంలో ఉన్నట్లుగా అనిపించినది వారు అంతేకాకుండా తరగతులు గదుల యందు ఒక ఆదర్శవంతమైన కొటేషన్స్ ఆ పాఠశాలందు నర్సరీ అక్కడి వాతావరణము మొత్తం మండలానికి ఒక ఆదర్శంగా ఆదర్శం ఉన్నది టి.ఎల్.ఎమ్ పాఠశాల రికార్డులు విద్యార్థులకు పట్ల బోధన ఇద్దరు టీచర్లు కలిసి మెలిసి అదేవిధంగా మధ్యాహ్న భోజనం చాలా చక్కగా రుచికరముగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం గా మెనూ నడుస్తున్నది చివరగా అన్ని అంశాలు పరిశీలించగా పరిరక్షణ బృందము సంతృప్తికరముగా వారికి మరికొన్ని తగు సూచనలు ప్రశంసలు తెలియజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నోడల్ అధికారి లూనావత్ నరేందర్ నాయక్ ప్రవీణ్ మరియు రాజేష్ టీచర్ స్కావెంజర్స్ వంట మనుషులు తదితరులు పాల్గొనినారు దిగ్విజయంగా ఒక రోల్ మోడల్ గా ఆ పాఠశాల కలిగి ఉన్నది మంచి ఆట స్థలము గ్రంథాలయము ఇంకా అభివృద్ధి చేయవలసినటువంటి రూములు కలవు కావున మేము సంతృప్తి చెంది ఉన్నాము కృతజ్ఞతలతో



